'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

- సాంకేతిక లోపంతోనే కరెంటు పోయింది
- మెరుగైన విద్యుత్తు సరఫరాకు అహర్నిశలు కృషి
- నిర్మల్ సర్కిల్ ఎస్ఈ జైవంత్‌రావు చౌహాన్

కుభీర్, ఫిబ్రవరి 24: 'చీకటిలో సామాజిక తనిఖీ' శీర్షికన శనివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన వార్తకు నిర్మల్ జిల్లా విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. శుక్రవారం కుభీర్ మండల పరిషత్ ఆవరణలో ఈజీఎస్ ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుండగా తరచూ విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. దీంతో అధికారులు సెల్‌ఫోన్ వెలుతురులో కార్యక్రమాన్ని కొనసాగించారని 'నమస్తే'లో కథనం ప్రచురితమైంది. ఇందుకు ఎస్ఈ జైవంత్‌రావు చౌహాన్ స్పందించి 'నమస్తే'తో ఫోన్‌లో మాట్లాడారు. సాంకేతిక లోపం తలెత్తడం వల్ల విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని వివరించారు. కుభీర్‌లోని నయా ఆబాదిలో ఓ వ్యక్తి అక్రమంగా ఎల్టీ లైన్‌కు వైరు వేయడం వల్ల సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ పోయి విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. తర్వాత ఫ్యూజ్‌ను మార్చి కరెంటు సరఫరాను పునరుద్ధరించినట్టు చెప్పారు. ఎలాంటి విద్యుత్తు కోతలు లేవని, విని యోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్తు సరఫరాకు అహర్నిశలు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, కార్యాలయాల్లో సమావేశాలు ఉన్నప్పుడు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు.

డిప్యూటీ ఈఎన్సీ ద్వారా ఫైళ్ల కదలిక!

- డ్యామ్ సేఫ్టీకి సంబంధించిన ఫైళ్లు కూడా డిప్యూటీ ఈఎన్సీ ద్వారానే మూవ్ కావాలట
- ప్రభుత్వ నిర్ణయంపై ఇంజినీర్ల విస్మయం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ఇరిగేషన్ ఈఎన్సీ (అడ్మిని స్ట్రేషన్) అనిల్‌కుమార్‌కు ఈఎన్సీ (జనరల్)గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం.. మరోవైపు లేని అధికారాలను డిప్యూటీ ఈఎన్సీకి కట్టబెట్టింది. ఇది ఇంజినీర్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా అన్ని విభాగాల నుంచి ఈఎన్సీ (జనరల్)కు ప్రతిపాదనలు రావడం, అదే సమయంలో ఆదేశాలు వెళ్లడం పరిపాటి. ఆ ఫైళ్లు ఈఎన్సీ జనరల్ కింద ఉండే ఎస్ఈ ద్వారా ముందుకు సాగుతాయి. కానీ, ఆ ఫైళ్ల మూవ్‌మెంట్ డిప్యూటీ ఈఎన్సీ ద్వారా కొనసాగాలని తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈఎన్సీ జనరల్‌కు కింద ఉండే సబార్డినేట్ నుంచే ఫైల్ మూవ్‌మెంట్ కొనసాగాలని ప్రత్యేకంగా చెప్పడంలో ఆంతర్యమేంటని ఇంజినీర్లు ప్రశ్నిస్తున్నారు. ఇదీ ఈఎన్సీ జనరల్ పోస్ట్‌ను చులకన చేయడమేనని మండిపడుతున్నారు. ఇప్పటివరకు వివిధ ప్రతిపాదనలు, సాంకేతిక విషయాలను డ్యామ్ సేఫ్టీతోపాటు, రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అర్గనైజేషన్ నేరుగా ఈఎన్సీ జనరల్‌కు పంపేది. ప్రస్తుతం ఆ ఫైళ్ల మూవ్‌మెంట్ కూడా డిప్యూటీ ఈఎన్సీ ద్వారానే జరగాలంటున్నది ప్రభుత్వం.

ఇంటర్ స్టేట్ వ్యవహారాల్లోనూ...

అంతర్‌రాష్ట్ర జలవివాదాలు, ఇతర రాష్ట్రాలతో సంప్రదింపులు, నీటి కేటాయింపులపై కేంద్రంతో సంప్రదింపులు జరిపే బాధ్యతలతోపాటు, హైడ్రాలజీ, ఇన్వెస్టిగేషన్ యాక్టివిటీలను ఈఎన్సీ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) నాగేందర్‌రావుకు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వం.. అంతర్‌రాష్ట్ర అంశాలకు సంబంధించిన గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, తుంగభద్ర రివర్ బోర్డుల్లో మాత్రం ఆయనను మెంబర్‌గా నియమించలేదు. ఈఎన్సీ (జనరల్)గా అదనపు బాధ్యతలను చేపట్టిన అనిల్‌కుమారే మెంబర్‌గా కొనసాగుతారనడంపైనా ఇంజినీర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

సర్కారు ధాన్యం దర్జాగా మాయం!

మొదటిపేజీ తరువాయి...

ప్రయత్నిస్తూ కొందరు పట్టుబడటంతో ఈ భారీ దోపిడీ వెలుగులోకి వచ్చింది.

లారీలు పెట్టి లాట్‌లు కొల్లగొట్టే ఎత్తుగడ

కొన్ని రోజులుగా వనపర్తి జిల్లాలో సీఎంఆర్ ధాన్యం తీసుకున్న రైస్ మిల్లర్లు తిరిగి ప్రభుత్వానికి అప్ప చెప్పకపోవడంతో భారీ కుంభకోణానికి తెరలేచింది. ఈ నేపథ్యంలో ఒక జిల్లా అధికారి సోదరుడికి చెందిన లక్ష ధాన్యం బస్తాల గుట్టు తెలుసుకున్న మంత్రి అనుచరులు కొందరు.. వాటిని తలించుకుపోయి సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తూ పట్టుబడ్డారు. అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లను వదిలేదిలేదని, అవసరమైతే కేసు నమోదు చేయాలని ఇటీవల గద్వాల, వనపర్తి జిల్లాల్లో జరిగిన సమీక్ష సమావేశాల్లో హెచ్చరికలు జారీచేసిన సదరు మంత్రి అనుచరులే ఈ దోపిడీకి పాల్పడటం గమనార్హం. పైగా మంత్రి సొంత నియోజకవర్గంలోనే ఈ చోరీయత్నం జరుగటం సంచలనంగా మారింది. కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కార్పాముల గ్రామానికి చెందిన కొంతమంది హమాలీల సాయంతో రాత్రికి రాత్రే ధాన్యం తరలించేందుకు పథకం వేసినట్టు తెలిసింది. 20 వేల బస్తాల ధాన్యాన్ని ఇప్పటికే లారీల్లో తరలించినట్టు అనుమానిస్తున్నారు. కొంత మంది శుక్రవారం రాత్రి గోదాం నుంచి ధాన్యం బస్తాలు తరలిస్తుండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెళ్లి రాత్రిపూట ధాన్యం ఎందుకు తరలిస్తున్నారని, దుండగులు కొందరు అక్కడి నుంచి పరారయ్యారు. 300 బస్తాలు నింపిన డీసీఎంను, మరో బొలెరో వాహనాన్ని పోలీసులు పట్టుకొని చిన్నంబావి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇక్కడే అసలు కథ మొదలైంది. పట్టుబడిన వాహనాలను వదిలేయాలని కొందరు అధికార పార్టీ నేతలు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్టు తెలిసింది. చివరకు వనపర్తి డీఎస్పీ, సీఐ రంగంలో దిగి ఈ వ్యవహారాన్ని చెక్కబెడుతున్నట్టు ఆరోపణలు గుప్పున్నాయి. తరలించుకుపోతున్నది సీఎంఆర్ దాన్యమని తెలిసినా సివిల్ సప్లై అధికారులు గుట్టుచప్పుడు కాకుండా తెరవెనక తతంగం నడుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

బియ్యం బస్తాలు ఎవరివి?

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రం సమీపంలోని ఒక రైస్ మిల్లు గతంలో అక్కడ పనిచేసిన ఒక జిల్లా అధికారి సోదరుడిది. ఆ అధికారి చక్రం తిప్పి తమకు కావలసినవారికి సీఎంఆర్ ధాన్యాన్ని కేటాయించి భారీ కుంభకోణానికి తెరలేపారు. సోదరుడి రైస్ మిల్లుకు వందల టన్నుల సీఎంఆర్ ధాన్యాన్ని దగ్గరుండి కేటాయింపులు జరిపించారనే ఆరోపణలున్నాయి. ఆ తర్వాత ఆయన బదిలీపై వెళ్లిపోయారు. కేటాయించిన ధాన్యాన్ని శ్రీరంగాపూర్‌తోపాటు మరో రెండు చోట్ల దాచి ఉంచినట్టు అనుమానాలున్నాయి. కొల్లాపూర్ నియోజక వర్గంలోని చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో ఒక గోదాంను లీజుకు తీసుకొని సుమారు లక్ష బస్తాల ధాన్యం దాచి ఉంచినట్టు తెలిసింది. తాజాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేతల కన్ను ఈ ధాన్యం బస్తాలపై పడింది. వనపర్తి జిల్లాలో సీఎంఆర్ ధాన్యంపై అధికారులు విచారణ జరుపుతుండటంతో ఈ లక్ష బస్తాల ధాన్యం వివరాలు మంత్రి అనుచరులకు అందాయి. ఆ ధాన్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా తరలించేందుకు భారీ ప్రణాళిక వేశారు. గోదాం తాళాలు పగులగొట్టి రెండుమూడు రోజుల నుంచి ధాన్యాన్ని లారీల్లో నింపి మరోచోటికి తరలించి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నట్టు సమాచారం. ఈ లక్ష బస్తాల ధాన్యం విలువ కోట్లలో ఉంటుంది. ఎవరికి అనుమానం రాకుండా వీటిని తరలించి సొమ్ము చేసుకోవాలని పక్కాగా వేసిన ప్లాన్ స్థానికుల ఫిర్యాదుతో బెడిసికొట్టింది. అయితే, పోలీసులపై ఒత్తిడితెచ్చి విచారణను పక్కదారి పట్టించే ప్రయత్నం అప్పుడే మొదలైనట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో మంత్రి అనుచరుల పాత్ర స్పష్టంగా ఉన్నదని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే వీరహర్షివర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

జనగామ చౌరస్తాలో పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్తను ఊడుస్తున్న వంగపల్లి శ్రీనివాస్

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

- టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి

జనగామ రూరల్, ఫిబ్రవరి 24 : దేశంలో స్వచ్ఛభారత్ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రచారం చేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం.. నిత్యం గ్రామాలు, పట్టణాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛ గ్రామాలు, పట్టణాలుగా తీర్చిదిద్దుతున్న పారిశుధ్య కార్మికులను పట్టించుకోవడం లేదని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ విమర్శించారు. శనివారం ఆయన జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస గుర్తింపును ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ రంగంలో 90 శాతం మంది మాదిగలు ఉండటంతో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఏండ్ల తరబడి ఎలాంటి భద్రత లేకుండా పని చేసినా పర్మినెంట్ చేయకపోవడం బాధాకరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం బరాజ్‌లను పరిశీలించండి

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లను పరిశీలించాలని, వాటి నిర్మాణ పనులను, డిజైన్లను అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ)కి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఇటీవల ఎన్‌డీఎస్ఏ చైర్మన్‌కు లేఖ రాశారు. గతేడాది అక్టోబర్‌లో మేడిగడ్డ బరాజ్‌లోని ఏడవ బ్లాక్‌లో 20వ నంబర్ పిల్లర్ కుంగుబాటుకు గురవడంతోపాటు మిగిలిన రెండు బరాజ్‌లలో పలుచోట్ల సీపేజీలు బయటపడ్డాయి. దీంతో వాటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఎన్‌డీఎస్ఏకి లేఖను రాసింది. బరాజ్‌లను సందర్శించి వాటి నిర్మాణ పనుల నాణ్యత, డిజైన్లపై అధ్యయనం చేయాలని, లోపాలను గుర్తించాలని ప్రభుత్వం కోరింది. బరాజ్‌ల పునరుద్ధరణకు చేపట్టాల్సిన చర్యలను కూడా సిఫారసు చేయాలని ఎన్‌డీఎస్ఏకి విజ్ఞప్తి చేసింది.

కృష్ణా బోర్డు అలా.. గోదావరి బోర్డు ఇలా..

- పైసా ఖర్చులేకుండా కేఆర్ఎంబీ ఈ-ఆఫీస్
- జీఆర్ఎంబీ ఈ-ఆఫీస్‌కు 1.20 కోట్లు ఖర్చు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): కాగిత రహిత సేవలను అందించడంలో భాగంగా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కేంద్ర ప్రభుత్వ సాయంతో పైసా ఖర్చు లేకుండా ఈ-ఆఫీస్‌ను అందుబాటులోకి తీసుకొస్తే.. అందుకు విరుద్ధంగా గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) తమ ఈ-ఆఫీస్ కోసం రూ.1.20 కోట్లు వెచ్చించింది. దీనిపై రెండు తెలుగు రాష్ట్రాల ఇంజినీర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి జీఆర్ఎంబీ కంటే కేఆర్ఎంబీలోనే ఫైల్ మూవ్‌మెంట్, ఇరు రాష్ట్రాల సంప్రదింపులు రెగ్యులర్‌గా కొనసాగుతుంటాయి. ఉమ్మడి ప్రాజెక్టులు సైతం కేఆర్ఎంబీలోనే ఎక్కువ. అక్కడే ఉచితంగా ఈ-ఆఫీస్‌ను అమలు చేస్తుంటే.. అంతగా పనిలేని జీఆర్ఎంబీ మాత్రం తన ఈ-ఆఫీస్‌కు రూ.1.20 కోట్లు వెచ్చించడం గమనార్హం. దీనిపై తెలంగాణ అధికారులు బోర్డుకు లేఖ రాసేందుకు సంసిద్ధమయ్యారు.

35 లక్షల విలువైన నకిలీ పత్తి విత్తనాల సీజ్

హుస్నాబాద్, ఫిబ్రవరి 24: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్‌లో ముక్కెర మల్లయ్య ఇంట్లో సుమారు రూ.35 లక్షల విలువైన నకిలీ విత్తనాలను శనివారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, హుస్నాబాద్ పోలీసులు సీజ్ చేశారు. 50 కిలోల బరువుండే 26 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు మహ్మదాపూర్‌లోని ముక్కెర మల్లయ్య ఇంట్లో సోదాలు చేయగా.. ఎలాంటి ప్యాకింగ్, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఉన్న పత్తి విత్తనాల బస్తాలు దొరికాయి.

కర్ణాటక సంగీత విద్వాంసులు శేషాచారి కన్నుమూత

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ బ్రదర్స్‌లో ఒకరైన ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు దారూరి శేషాచారి (66) కన్నుమూశారు. కొంతకాలంగా ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. శనివారం సాయంత్రం ఆరోగ్యం క్షీణించడంతో సికింద్రాబాద్‌లోని పద్మారావునగర్ నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. శేషాచారి, రాఘవాచారి ఇద్దరు సోదరులు కర్ణాటక సంగీతంలో విద్వాంసులుగా ఖ్యాతిగాంచి, హైదరాబాద్ బ్రదర్స్‌గా దేశ విదేశాల్లో అనేక కచేరీలు నిర్వహించారు. శేషాచారి మృతిపై మాజీ ఐఏఎస్ రమణాచారి సంతాపం తెలిపారు. కళారంగానికి శేషాచారి చేసిన సేవలను కొనియాడారు.

సమ్మక్క జాతర ఏర్పాట్లలో సర్కారు విఫలం

- తాడ్వాయి, మేడారం రూట్లలో ట్రాఫిక్‌జాం

ములుగు, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): మేడారం మహాజాతర నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. జాతర సందర్భంగా తాడ్వాయి, మేడారం రూట్లలో ట్రాఫిక్ జాం సమస్య ఏర్పడి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో తిరుగు ప్రయాణంలో బస్సులు అందుబాటులో లేకపోవడంతో ఆర్టీసీ అధికారులపై భక్తులు దాడికి ప్రయత్నించారు. శుక్రవారం రాత్రి సుమారు 4 నుంచి 5 గంటల వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. సీఎం పర్యటన ముగిసిన తర్వాత పోలీసులు జాతర పూర్తయినట్టు భావించి కుటుంబ సభ్యులు, స్నేహితులకు దర్శనం చేపిస్తూ కనిపించారు. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా భక్తులు నినాదాలు చేశారు. భక్తులను గమ్యస్థానం చేర్చడంలో పోలీసులు విఫలమయ్యారు.

జనదేవతల వనప్రవేశం

తెలంగాణ కుంభమేళా శనివారం ముగిసింది. సమ్మక్క, సారలమ్మలు వనప్రవేశం చేశారు. ఆదివాసీ వడ్డెలు ప్రత్యేక పూజల తర్వాత వనం చేర్చారు. మొదట గోవిందరాజును అర్రెం వంశీయుల పూజారుల బృందం తరలించింది. పగిడిద్దరాజును పెనక బుచ్చిరాములు పూజారుల బృందం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పూనుగొండ్ల వైపు తీసుకెళ్లింది. ఆదివారం సాయం త్రం వీరు గమ్యాన్ని చేరుకోనున్నారు. ప్రధాన వడ్డె కాక సారయ్య సహా ఇతర వడ్డెలు సారలమ్మను గద్దె పైనుంచి కన్నెపల్లికి తీసుకెళ్లారు. సమ్మక్కను గద్దె నుంచి కొక్కెర కృష్ణయ్య పూజారుల బృందం గద్దెల వద్ద పూజలు నిర్వహించి, వన ప్రవేశానికి తీసుకెళ్లింది.

దర్శనంలో స్పీకర్‌కు చుక్కెదురు

శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు దర్శనం చేయించడంలో జిల్లా యంత్రాంగం విఫలమైంది. స్పీకర్ గద్దెల మధ్య నుంచే వెనుదిరిగి సమ్మక్క, పగిడిద్దరాజు, గోవిందరాజును మాత్రమే దర్శించుకున్నారు.

కేసీఆర్ పేరుతో బంగారం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరుతో మేడారం సమ్మక్క, సారలమ్మకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) సమర్పించారు. టీఫోలియో యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో అమ్మవారికి మొక్కు చెల్లించారు.

Think COMMERCE, Think MASTER MINDS
కామర్స్ అంతా మాస్టర్‌మైండ్స్! కామర్స్ అంటే మాస్టర్‌మైండ్స్!!
21-2-24 CMA RESULTS లో మా "ONE MAN SHOW"
All India 2nd Rank తో పాటు CMA INTER & CMA FINAL లో మా విద్యార్థుల మొత్తం 85 ర్యాంకులు సాధించారు.
85 RANKS
All India 2nd RANK
CMA FINAL
G. BHARGAVI
REG NO. 02191054920
● ఇవి మా జీవిత కాలపు ర్యాంకులు కావు కేవలం ఒక రోజు ర్యాంకులు మాత్రమే.
● సమానమైన మార్కులు వచ్చిన విద్యార్థులు అందరికి ఒకే ర్యాంకు ప్రకటిస్తారని గమనించగలరు.
CMA INTER లో మా విద్యార్థులు సాధించిన 50 ర్యాంకులు
ALL INDIA 5,7,7,7,8,9,10,11,15,15, 16,19,19,19,20,21,22,22,23,26,27, 27,28,29,29,29,31,32,34,34,35,36, 37,38,38,39,41,41,41,41,41,43,43, 43,45,46,48,49,50,50,Ranks
CMA FINAL లో మా విద్యార్థులు సాధించిన 35 ర్యాంకులు
ALL INDIA 2,6,9,13,14,15, 16,16,19,23,23,25,26,28, 28,30,30,31,31,33,34,34, 34,35,36,37,39,40,40,40, 41,43,47,47,48 Ranks
MASTER MINDS
CA • CMA • CS • MEC • CEC
GUNTUR | RAJAHMUNDRY | KURNOOL | VIZAG | NELLORE
HYDERABAD | VIJAYAWADA | TIRUPATHI
● HYDERABAD ● GUNTUR ● VIJAYAWADA ● TIRUPATHI ● VIZAG ● NELLORE ● RAJAHMUNDRY ● KURNOOL
ఈ ప్రకటనలో ఏవైనా ముద్రణాదోషాలుంటే సహృదయంతో మార్జిన్లికి తీసుకురాగలరు.
92487 33361/62

Format C-1

Declaration about criminal cases

(As per the judgment date 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **RAVI CHANDRA VADDIRAJU**
H.NO:11-10-715/2, BURHANPURAM
KHAMMAM-507002, KHAMMAM DISTRICT
TELANGANA STATE

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**

(Independent candidates should write " Independent " here)

Name of Election : **BIENNIAL ELECTION TO THE COUNCIL OF STATES**

Name of Constituency : **FROM ELECTED MEMBERS OF TELANGANA LEGISLATIVE ASSEMBLY**

I **RAVI CHANDRA VADDIRAJU** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) pending criminal cases

Sl. No	Name of Court	Case No and dated	Status of cases (S)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	VI Addl.Junior Civil Judge Warangal CC No:158 of 2019	FIR NO.523/2018, dated: 17.12.2018 Subedari Police Station, Warangal Commissionerate	Pending	Sec.188, 171-E, IPC, 127(A) RPA An Allegation of Election code violation
2	VI Addl. Junior Civil Judge Warangal CC No:5954/22	FIR No:307/2018, dated:16.03.2019,Metwada Police Station, Warangal Commissionerate	Pending	IPC 171-E, 188, IPC, 123(1) RPA An Allegation of Election code violation
3	I-Prl.Junior Civil Judge, Jangaon CC No:762/2023	FIR NO:516/2018, dated : 23-06-2023 Jangoan Police Station, Jangaon	Pending	Sec. 171(B)(E), 468, 471, 420, 120(b) IPC An Allegation of Election code violation
4	I-Addl.Jr. Civil Judge-cum-I-Addl.Judicial magistrate of first Class Warangal, CC No:134/19	FIR NO:411/2018, dated : 24-01-2019 Intezargunj Police Station, Warangal, Commissionerate	Pending	Sec. 143,149, 188, 290, 341 IPC An Allegation of Election code violation
5	I-Addl.Jr. Civil Judge-cum-I-Addl.Judicial magistrate of first Class Wara ngal, CC No: 3289/2018	FIR NO:473/2018, dated : 27-12-2018 Mills Colony, Police Station, Warangal, Commissionerate	Pending	Sec. 188 IPC An Allegation of Election code violation
6	III-Addl. Jr. Civil Judge, Warangal CC No:1216/2022	FIR No:137/2021, dated : 02-05-2022 Madikonda Police Station, Warangal Commissionerate	Pending	Sec.304A, IPC 180,181(MV ACT) An Allegation of Allowing Un Authorized person to drive vehicle

(B) Details about cases of conviction for criminal offences

SlNO	Name of Court & date(S) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed

*in the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

INNOWIS IAS
TSPSC GROUP-1
EXCLUSIVE PRELIMS BATCH E/M STARTS ON 11.03.2024 @ 10 AM
INTER + CLAT /IPM / CUET
DEGREE + IAS (COURSES OFFERED)
PRATHIBHA DEGREE & P.G.COLLEGES
KUKATPALLY, HYD | ☎: 7374837937

కళ్యాణవేదిక
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
మాల, మాదిగ స్పెషల్

వధువు కావలెను
★మాల:28 Yrs, 5'9", B.Tech (IT) సాఫ్ట్‌వేర్, 22 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★మాదిగ:29 Yrs, 5'6", B.Com, బిజినెస్, 5 Lakhs P/M, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★మాల:31Yrs, 5'8", B.E, Govt. Job, AE, 2 Lakhs P/M వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★మాదిగ:32 Yrs, 5'11", MS, USA, సాఫ్ట్‌వేర్, 130K, I140, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★మాల:29 Yrs, 5'7", B.Tech, (IIT), సాఫ్ట్‌వేర్, 24 Lakhs P/A వరునికి తగిన వధువు కావలెను. 9701960229
★మాదిగ:33 Yrs, 6 Ft, B.Tech, సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★మాల:30 Yrs, 5'10", M.Tech (IIT), సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★మాదిగ:31 Yrs, 5'5", BE, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 50,000/- PM, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★మాల:31 Yrs, 5'11", MBBS, MD, Doctor, Hyd, 21 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★2వ పెళ్లి-మాదిగ:36 Yrs, 5'9", MBBS,MD, గవర్నమెంట్ డాక్టర్, 12 Lakhs P/A వరుడికి Any వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★మాల:27 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్‌వేర్, 12 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★మాదిగ:26 Yrs, 5'4", M.Tech సాఫ్ట్‌వేర్, 10 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★మాల:24 Yrs, 5'2", B.Tech, సాఫ్ట్‌వేర్, 6 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★మాదిగ:27 Yrs, 5'2", MBA, HR, Hyd, 30,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★మాల:29 Yrs, 5'6", MBBS, (PG) గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★మాదిగ:31 Yrs, 5'3", B.Tech, MS, Australia వధువుకు US/ India, Australia, Canada వరుడు కావలెను. 9248064777
★మాల:30 Yrs, 5'4", B.Tech, MS, USA గల వధువుకు USA వరుడు కావలెను. 9246960888
★మాదిగ: 30 Yrs, 5'3", MBA, సాఫ్ట్‌వేర్, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★మాల:30 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్‌వేర్, 35,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★2వ పెళ్లి-మాదిగ:27 Yrs, 5'7", Inter, 50 Lakhs ప్రాపర్టీ వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

కళ్యాణ వేదికలు
★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

వధువు కావలెను
★రెడ్డి: 32 Yrs, 5'8", B.Tech., (ECE), 4 Cr. ప్రాపర్టీ, 80 వేలు P/M, Hyd వరుడుకి తగిన వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్: 9885604877
★ మంచి గుణము, ఓపెన్ మైండ్ గల వారు ఫోన్ చేయండి. CNB/రెడ్డి/32/ 5'8"/బిజినెస్/4 Lakhs P/M/3 కోట్ల ప్రాపర్టీ, ఓన్ హౌస్.*31/6'/4Lakhs P/M/10 Cr. అర్జెంట్. వాట్సాప్:8187053655, 6303293337

4 లైన్ల ప్రకటనకు 500/- [+GST అదనం]
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857